క్లుప్తంగా

అనారోగ్య బాధితుడికి రూ.లక్ష ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న సైదిరెడ్డి

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగపురానికి చెందిన మల్లు పెద్దిరెడ్డి ఇటీవల వెన్ను పూస ఆపరేషన్ చేయించుకుని వైద్య ఖర్చులకు కూడా డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో కోదాడకు చెందిన స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్ మల్లు సైదిరెడ్డి ఆయన పనిచేసే శాఖ ఉద్యోగులు, మిత్రుల నుంచి సేకరించిన రూ.లక్ష ఆర్థికసాయాన్ని గురువారం బాధితుడికి ఆయన ఇంట్లో అందజేశారు. పెద్దిరెడ్డి కుటుంబానికి భవిష్యత్‌లో అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో మల్లు వెంకటరెడ్డి, సైదిరెడ్డి, నర్సిరెడ్డి, జంగా వెంకటరెడ్డి, ఇరిగెల మోహన్‌రెడ్డి, కత్తి నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, వీరారెడ్డి, జంగా సైదిరెడ్డి, మల్లు ప్రతాప్‌రెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి సినీ నిర్మాత విరాళం



చెక్కు అందజేస్తున్న సినీ నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి దంపతులు

మఠంపల్లి: మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నిర్వహించే నిత్య అన్నదానానికి బాలకృష్ణ నటించిన అఖండ సినిమా నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి రూ.1,01,000 విరాళం ప్రకటించారు. గురువారం ఆలయానికి విచ్చేసిన మిర్యాల రవీందర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.1,01,000 చెక్కును ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావుకు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

'డబుల్' ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని సీతారాంపురంలో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇళ్లను పరిశీలించి మాట్లాడారు. నాలుగేళ్లలో కేవలం 8 ఇళ్ల పనులను మాత్రమే పూర్తి చేశారని, 17 ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికీ ముగ్గురు కాంట్రాక్టర్లు మారినా నిర్మాణాలు పూర్తికావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కలుగజేసుకుని నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఆయన వెంట సాముల కృష్ణారెడ్డి, పంగ గోవింద్, సత్యనారాయణరెడ్డి, రమేష్ తదితరులు ఉన్నారు.

చెన్నకేశవ పాల సొసైటీ చైర్మన్‌గా ఆవుల శ్రీనివాస్



నూతన చైర్మన్ శ్రీనివాస్‌ను అభినందిస్తున్న డైరెక్టర్లు, మాజీ చైర్మన్లు

చిలుకూరు : చిలుకూరు చెన్నకేశవ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం చిలుకూరులో జరిగిన ఆ సంఘం సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన చైర్మన్‌గా ఆవుల శ్రీనివాస్, డైరెక్టర్లుగా కొండా లింగయ్య, కాసాని కృష్ణయ్య, కుర్ర కృష్ణ, కొండా వెంకయ్య, బద్రంరాజు వీరయ్య, అయితన బోయిన శ్రీను, కొండా నాగేష్, షేక్ నాగుల మీరా, దశరథ భిక్షంలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, పశువైద్యాధికారి వీరారెడ్డి, మాజీ చైర్మన్లు లక్ష్మయ్య, సోమయ్య, సైదులు, రామయ్య, మాజీ డైరెక్టర్ రమేష్, సంఘం కార్యదర్శి గురవయ్య, రైతులు పాల్గొన్నారు.

గ్రూప్-4 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

నేరేడుచర్ల : జూలై 1వ తేదీ జరగనున్న గ్రూప్-4 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ సరిత తెలిపారు. గురువారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. గ్రూప్ -4 పరీక్ష నిర్వహణకు మండలంలో ఏర్పాటు చేసిన ఐదు పరీక్ష కేంద్రాల్లో 1296 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 240 మంది అభ్యర్థులు, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 264 మంది, స్పందన జూనియర్ కళాశాలలో 312 మంది, మండలంలోని సిటీ సెంట్రల్ స్కూల్‌లో 210 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారని చెప్పారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం



కోదాడఅర్బన్ : సాలార్‌జంగ్‌పేట ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మఠంపల్లి : రఘునాథపాలెంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కోదాడఅర్బన్ : బక్రీద్ పర్వదినం త్యాగానికి ప్రతీక అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం కోదాడలో ముస్లింలు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని సాలార్‌జంగ్‌పేటలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో ఉన్న పేదవాళ్ల కడుపు నింపాలని, మనకున్న సంపదలో ఎంతోకొంత దానం చేయాలనేదే బక్రీద్ పండుగ ఉద్దేశమన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని కులాలు, మతాల పండుగలకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. అనంతరం పట్టణంలోని ఖబరస్తాన్‌లోని ముస్లిం పెద్దల సమాధులకు ముస్లింలతో కలిసి ఆయన నివాళులర్పించారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల వ్యాప్తంగా గురువారం ముస్లింలు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. చిలుకూరు, నారాయణపురం, బేతవోలు,



నేరేడుచర్ల : ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్రీలతారెడ్డి



నేరేడుచర్లలో..

జెర్రిపోతులగూడెం తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కోదాడరూరల్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మునగాల : మండల వ్యాప్తంగా గురువారం ముస్లింలు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ప్రార్థనలో మతగురువు మహ్మద్ బషీర్ పాల్గొన్నారు. బరాఖత్ గూడెంలో మతగురువు సాజిద్ పాల్గొని ఈద్గా చారిత్రాత్మక నేపథ్యం, ప్రాధాన్యత, ఖురాన్ గ్రంథంలోని అల్లా సందేశాలను ముస్లింలకు వివరించారు.

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు వల్లాపురం, సిరిపురం, కాగితరామచంద్రాపురం, కరివిరాల, శ్రీరంగాపురం తదితర గ్రామాల్లో గురువారం బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రార్థనల్లో పాల్గొని ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో బక్రీద్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు ముఫ్తీ మహమ్మద్ గౌసుద్దీన్, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



కోదాడఅర్బన్ : ఖబరస్థాన్‌లో సమాధులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి..

చింతలపాలెం మండలంలో బక్రీద్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి వేడుకల్లో పాల్గొని ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలో బక్రీద్ పర్వదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మఠంపల్లి, రఘునాథపాలెం, పెదవీడు, చౌటపల్లి, తదితర గ్రామాలలోని ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు సయ్యద్‌కుతూబ్, జహంగీర్, జమీర్, రంజాన్, ఖరీం, జానీపాషా పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలో గురువారం బక్రీద్ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గాలు, మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.



చిలుకూరులో..



హుజూర్‌నగర్‌లో..



మునగాలలో..

అభివృద్ధి, సంక్షేమంలో రాజీ పడేదిలేదు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ఎన్ని అడ్డంకులు ఎదురైనా అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజీపడేది లేదని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం చింతలపాలెం మండలం దొండపాడులో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. స్థానిక జువారి సిమెంట్ పరిశ్రమ వారి సీఎస్ఆర్ నిధులు రూ.12 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించిన నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలలో రూ.5 లక్షలతో పునరుద్ధరించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని, శ్మశాన వాటికలో రూ.13.60 లక్షలతో నిర్మించిన నూతన వసతి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధి నిధులు రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ మూడేళ్లలోనే 30 ఏళ్ల అభివృద్ధి జరిగిందని తెలిపారు. మండల కేంద్రంతో పాటు ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతోందన్నారు. అనంతరం బీఆర్‌ఎస్‌లో చేరిన 15 కుటుంబాల వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కె.వెంకటరెడ్డి, సర్పంచ్ పద్మ వెంకటరంగారెడ్డి, సిమెంట్ పరిశ్రమ అధికారులు గోపాలకృష్ణమూర్తి, పీఎస్ పాటిల్, లుగేంద్రపిశ్‌ల్కె ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని మతాలకు సంక్షేమ పథకాలు

హుజూర్‌నగర్‌రూరల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అన్ని మతాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల



హుజూర్‌నగర్ : దొండపాడులో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్ : ఖబరస్థాన్‌లో స్టేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

పరిధిలోని వేపలసింగారంలో నిర్వహించిన బక్రీద్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈద్గా వద్ద నిర్వహించిన సామూహిక ప్రార్థనలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కబరస్థాన్‌లో రూ.5 లక్షలతో చేపట్టిన స్టేజీ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ప్రహరీ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, మత పెద్దలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలను విస్తృత పరచాలి

నేరేడుచర్ల : లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత పరచాలని ఆ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ గవర్నర్ యానాల మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్లలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన లయన్స్ క్లబ్ 23వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. 224 దేశాల్లో 46 వేల లయన్స్ క్లబ్‌ల ద్వారా 15 లక్షల మంది సభ్యులు సేవలు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం నిరుపేదలకు నగదు, బియ్యం, కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ భవన నిర్మాణానికి స్థలాన్ని నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ విరాళంగా ఇస్తానని ప్రకటించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త రావులపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం అవంతీపురంలో గల చెవిటిమూగ పిల్లలకు రూ.50 వేల విలువ గల సరుకులను అందజేశారు. కాగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా చల్లా ప్రభాకర్



ప్రమాణస్వీకారోత్సవంలో మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ ప్రభాకర్‌రెడ్డి

రెడ్డి, జిలకర రామస్వామి, కోశాధికారిగా లింగబోయిన రామకృష్ణలతో పాటు పలువురు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో క్లబ్ రీజనల్ చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్, క్లబ్‌ల నిర్వాహకులు పాశం రవీందర్‌రెడ్డి, బట్టు మధు, దశరథ, సుందరి నాగయ్య, యడవల్లి సత్యనారాయణరెడ్డి, కొణతం సీతారాంరెడ్డి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, కందిబండ శ్రీనివాస్‌రావు, సుంకరి క్రాంతికుమార్, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, రమేష్‌బాబు తదితరులున్నారు.

కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి



చిలుకూరులో మాట్లాడుతున్న కొండా సైదయ్య

చిలుకూరు : త్వరలో జరిగే ఎన్నికలకు గ్రామాల్లో పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండా సైదయ్య అన్నారు. గురువారం చిలుకూరులోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ శాఖలను బలోపేతం చేయాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని కోరారు. సమావేశానికి ముందు సాయిచంద్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నలబోలు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బజ్జూరి వెంకట్‌రెడ్డి, దొడ్డా సురేష్‌బాబు, వట్టికూటి నాగయ్య, అలసకాని జనార్దన్, భట్టు శివాజీనాయక్, కస్తూరి నర్సయ్య, కడియాల వెంకటేశ్వర్లు, బాషం సైదులు, తాళ్లూరి శ్రీను, జానకీరామాచారి, చినరాములు, వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బంగారు రాజు సేవలు మరువలేనివి



బంగారు రాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దెక్కన్ పరిశ్రమ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు

పాలకవీడు : డెక్కన్ సిమెంట్ పరిశ్రమ వ్యవస్థాపకుడు, చైర్మన్ మంతెన బంగారు రాజు సేవలు మరువలేనివని పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎస్‌శ్రీనివాసరాజు అన్నారు. గురువారం పరిశ్రమలో బంగారు రాజు సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరాజు మాట్లాడుతూ పాలకవీడు మండలంలో బంగారు రాజు డెక్కన్ సిమెంట్ పరిశ్రమ నెలకొల్పి ఈ ప్రాంత అభివృద్ధికి పాడుపడ్డారని, ప్రజలకు జీవనోపాధి కల్పించారని తెలిపారు. ఆయన పశ్చిమ గోదావరి జిల్లా బీమవరం సమీపంలోని మారుమూల పల్లె నుంచి వచ్చి ఇక్కడ పరిశ్రమ స్థాపించడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా గోపాల్, పరిశ్రమ సీజీఎం జి.నాగమల్లేశ్వరరావు, ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

సామూహిక వేడుకలతో ఉల్లాసం

కోదాడఅర్బన్ : సామూహిక వేడుకలతో రిటైర్డు ఉద్యోగులు ఉల్లాసంగా గడుపుతారని రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సీతారామయ్య, రిటైర్డు ఆథ్రోపన్యాసకుడు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు అన్నారు. విశ్రాంత ఉద్యోగులు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు, రావెళ్ల సీతారామయ్యల పుట్టిన రోజు వేడుకలను విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కోదాడలోని ఆ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంతోషమే సగం బలం అని, ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు కొరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాంబాబు, లక్ష్మీనర్సయ్య, విద్యాసాగర్‌రావు, వరప్రసాద్, వెంకటేశ్వరరావు, శోభారాణి, భ్రమరాంబ, రఘు తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామకవచం వెంకటేశ్వర్లును సత్కరిస్తున్న రిటైర్డు ఉద్యోగులు

రంగుమారిన భగీరథ నీరు తాగేదెలా..

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలకు సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ నీరు రంగుమారి పచ్చగా ఉన్నాయని, అవి ఎలా తాగాలని జాతీయ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి ప్రశ్నించారు. గురువారం హుజూర్‌నగర్‌లో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని ప్రాంతాలకు మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని ప్రాంతాలకు నిర్దిష్టమైన సమయంలో భగీరథ మంచి నీటిని సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాళ్లు పశ్య పిచ్చమ్మ, దేవరం ఆదిలక్ష్మి, దేవరం వనిత, లక్ష్మి, దేవరం యమున, చెనగాని మౌనిక, దేవరం సుజాత, చెనగాని కళమ్మ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న మల్లేశ్వరి, మహిళలు

నేడు పౌరహక్కుల దినోత్సవం

నడిగూడెం : మండల పరిధిలోని వేణుగోపాలపురం ఎస్సీ కాలనీలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ టి.నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు



గరిడేపల్లి : శ్రీలక్ష్మీనర్సింహస్వామికి పంచామృతాభిషేకం చేస్తున్న పురోహితులు



కోదాడఅర్బన్ : సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



మఠంపల్లి : మట్టపల్లిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, తదితరులు

మఠంపల్లి: మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువారం తొలిఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పూజలు నిర్వహించారుఉ. అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్, సర్పంచ్‌లు మన్నెం శ్రీనివాసరెడ్డి, విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ లక్ష్మీవెంకటనారాయణ, పాలక మండలి సభ్యులు కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, గుండా కొండల్‌రెడ్డి, చల్లా ప్రకాశ్‌రావు, కామేశ్వరమ్మ, శ్రీనివాస్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుణ్యావచనం, పంచామృతాభిషేకాలు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశేష అలంకరణ, ఆశీర్వచనాలు, తీర్థప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఓం నమఃశివాయ నామాన్ని 24 గంటల పాటు ఏకనామం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని గురువారం ఘనంగా జరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. కీర్తనలు, భక్తిగీతాలు ఆలపించారు. పూజారులు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

కోదాడఅర్బన్ : తొలి ఏకాదశి పండుగను పట్టణ ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. హిందువుల



హుజూర్‌నగర్ : పూజల్లో పాల్గొన్న భక్తులు

తొలి పండుగ ఏకాదశి గురువారం రావడంతో స్థానిక సాయిబాబా ఆలయంలో భక్తులు దైవదర్శనం చేసుకుని హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని శ్రీ గుంటి రఘునాథ స్వామి ఆలయం, శ్రీ కోదండరామాలయం, వేంకటేశ్వరస్వామి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గురువారం తొలి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలోని శివాలయంలో గల శ్రీ లక్ష్మీనర్సింహస్వామి మందిరంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట బక్కయ్య, గురుస్వాములు వెంకయ్య, ముత్యాలు, రాము, కృష్ణారెడ్డి ఉన్నారు.

నేరేడుచర్ల : మున్సిపాలిటీతో పాటు మండలంలో తొలి ఏకాదశి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వర



మేళ్లచెరువు శివాలయంలో భజన చేస్తున్న భక్తులు

దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ, సోమప్ప దేవాలయంలో శ్రీనివాసశాస్త్రి, దిర్శించర్లలోని శివాలయంలో అన్నంబొట్ల ఫణికుమారశర్మల ఆధ్వర్యంలో స్వామివార్లకు పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

బూరుగడ్డలో సివిల్ జడ్జి పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో శ్రీఆదివనాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాయలంలో గురువారం తొలి ఏకాదశి పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, సేవాకాలం, అలంకరణ, మంగళాశాసనం, తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ సివిల్ జడ్జి జిల్లా శ్యాంకుమార్ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, యరగాని కిరణ్‌కుమార్‌గౌడ్, ఉపేందర్, రమేష్, భక్తులు పాల్గొన్నారు.

గాయత్రిమాత, విశ్వకర్మ వ్రత పూజలు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో గల విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రంలో గురువారం తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని గాయత్రి మాత, విశ్వకర్మ వ్రత పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సత్రం కమిటీ అధ్యక్షుడు ఉద్దోజు సూర్యనారాయణ చారి, నెమ్మోజు వీరాచారి, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లి : గాయత్రిమాత వ్రత పూజలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణులు



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో పూజలు చేస్తున్న జడ్జి శ్యాంకుమార్ దంపతులు

ఇళ్ల పట్టాలివ్వాలి

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీవాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగారపు పాండు ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరమ్మ కాలనీలో ఇళ్ల పట్టాలు రాని బాధితులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇళ్ల పట్టాలు ఇవ్వాలని జూలై 3న చలో కలెక్టరేట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు, ప్రజా సంఘాల నాయకులు గుండు సైదులు, ఆదినారాయణ, మరియమ్మ, గ్రామస్తులు వెంకటేశ్వర్లు, శ్రీను, గోపమ్మ, పద్మ, సుబ్బమ్మ, శంబయ్య, సైదులు, నాగమణి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గరిడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ చైర్మన్ దేవసహాయం కోరారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, నియోజకవర్గం పరిధిలో పరిచర్య చేస్తున్న సేవకులకు సంక్షేమ పథకాల్లో భాగస్వాములను చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏసుబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, ప్రసాద్, సతీష్, దయాకర్, కృపానందం, శ్యాంసుందర్, జోసఫ్, రాజు, ఇమ్మానియేలు పాల్గొన్నారు.

రంగారెడ్డి మృతి తీరని లోటు

గరిడేపల్లి : సీపీఐ సీనియర్ నేత బండా రంగారెడ్డి అకాల మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గరిడేపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన రంగారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రంగారెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు త్రిపురం సుధాకర్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బాదే నర్సయ్య, సైదులు, శేషగిరి, శ్రీనివాస్, బండా సత్యనారాయణరెడ్డి, బొందయ్య, మైసయ్య తదితరులు ఉన్నారు.